## ప్రాణాపాయ స్థితిలో విద్యార్థిని ఆదుకున్న ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దె నాయక్

కళ్యాణదుర్గం రూరల్ మార్చ్ 2 ప్రభాతవార్త



బద్దె నాయక్‌కి కృతజ్ఞతలు తెలుపుతున్న విద్యార్థి తల్లిదండ్రులు

కళ్యాణదుర్గం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన సాయిధరమ్ తేజ్ ఈ విద్యార్థికి వచ్చిన కష్టం ఏ విద్యార్థికి రాకూడదు అనే విధంగా విద్యార్థి పరిస్థితి తయారైంది.చెట్టుపై నుండి పడి ప్రయివేట్ భాగాలు చిట్లిపోవడంతో దిక్కుతోచని పరిస్థితి ఆకుటుంబ సభ్యుల కు వచ్చింది. అప్పుడే వారి సమీప బంధువు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ ను సంప్రదించి వివరించారు. వివరాల్లోకి వెళ్తే...కళ్యాణదుర్గం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన మల్లికార్జున,మోనిక నిరుపేద దంపతులకు ముగ్గురు సంతానం కలరు.మొదటి కుమారుడు సాయిధరమ్ తేజ్ అదే గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో 4వ తరగతి చదువుతున్నాడు .సాయి ధరమ్ తేజ్ అను విద్యార్థి ఆడుకుంటూ ఆకస్మాత్తుగా చెట్టు పైనుండి క్రిందకు పడటం తో తన ప్రైవేట్ భాగాలూ చిట్లిపోయి సాయి ఆపస్మారక స్థితిలో వెళ్ళిపోయాడు. తల్లి తండ్రులు వెంటనే కళ్యాణదుర్గం ఆసుపత్రికి తీసుకు రాగ మెరుగైన వైద్యం కోసం అనంతపురం వెళ్లామన్నారు చేతిలో చిల్లి గవ్వలేని స్థితిలో ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ బద్దేనాయక్‌ను తన బంధువులు సంప్రదించగా అనంతపురంలోని సవీర ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించి ప్రాణాపాయం నుండి తప్పించారు .ఆపరేషన్ కోసం ఇంకా నగదు అవసరం రావడంతో బద్దేనాయక్ ను మరల అడగడం ఇష్టం లేక తన కుటుంబ జీవనోపాధి అయిన ఆటోను మల్లికార్జున తాకట్టు పెట్టి ఆసుపత్రి బిల్ కట్టారు .ఈ విషయం బద్దేనాయక్ కు తెలిసిన వెంటనే కుమారుడి ఆపరేషన్ కోసం తాకట్టు పెట్టిన ఆటోను సదరు వ్యక్తులకు నగదు చెల్లించి ఆటోను తన కుటుంబానికి అందజేశారు.నేడు సాయి ధరమ్ తేజ్ ఆరోగ్యంగా పాఠశాలకు వెళ్ళి చక్కగా చదుకున్నాడంటే అది బద్దే నాయక్ చొరవే అని కుటుంబ సభ్యులు తెలిపారు. మా కుమారుడి ప్రాణాలను కాపాడి మా కుటుంబ జీవనాధారమైన ఆటోను మా కుటుంబానికి అందజేసిన బద్దేనాయక్ కి కుటుంబ సభ్యులు,బంధువులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## పాదయాత్రను జయప్రదం చేయండి

**- ఏపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిహెచ్.రాయుడు.**



గోడపత్రికలను విడుదల చేస్తున్న సీపీఎం నాయకులు.

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 02 ప్రభాతవార్త:


కళ్యాణదుర్గం పట్టణంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏపి రైతు సంఘం, సిఐటియూ ఆధ్వర్యంలో జిల్లాలో జరిగే రైతుల పాదయాత్రను జయప్రదం చేయాలని కోరుతూ గోడపత్రికలను విడుదల చేశారు. జిల్లాలో రైతులు పండించిన మిరప, పత్తి, పప్పు శెనగ, సీడ్ జొన్నల పంటలకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 7వ తేదీ నుండి 10వ తేదీ వరకు ఉరవకొండ నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు రైతు పాదయాత్ర నిర్వహించబడుతుందని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిహెచ్.రాయుడు, సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి అచ్యుత్‌ప్రసాద్‌లు తెలిపారు. అనంతరం బిహెచ్ రాయుడు మాట్లాడుతూ అచ్యుత్ ప్రసాద్ అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, ధరలపై స్థితి కరుణ నిధిని ఏర్పాటు చేయాలని, ప్రభుత్వమే మిర్చి డబ్బిరకం, కడ్డి రకానికి క్వింటాల్కు రూ.50వేలతో సింజెంటా, ఇతర రకాల మిరపకు రూ.25వేల రూపాయలతో కొనుగోలు చేయాలని, 2024-25ఖరీఫ్ రబీలో నష్టపోయిన పంటలకు పంట నష్టపరిహారం ఇన్సూరెన్స్ ప్రకటించాలని, నష్టపోయిన మిర్చి రైతులకు ఎకరాకు లక్ష రూపాయలు పరిహారాన్ని ప్రకటించాలని, పప్పు శెనగ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి క్వింటా పదివేలు రూపాయలతో ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, షరుతులు లేకుండా క్వింటా పత్తి పదివేలతో కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పై డిమాండ్ల సాధన కోసం మరియు జిల్లాలో పంటలు పండించి గిట్టుబాటు ధరలు లేక తీవ్రంగా నష్టపోతున్న రైతులను ఆదుకునేందుకు ఈ పాదయాత్రను చేపడుతున్నామని,ఈ పాదయాత్రలో రైతులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ నాయకులు రఘు, విక్రమ్, శీన, ఒంటిమిద్ది గోవిందప్ప పాల్గొన్నారు.

## మైసూరు సర్వ ధర్మ ఆశ్రమంలో భక్తులపై దాడి

కళ్యాణదుర్గం, మార్చి 2 ప్రభాతవార్త

శ్రీ సద్గురు అన్వరానంద బాబా స్థాపించిన మైసూరు సర్వ ధర్మ ఆశ్రమంలో గురుదేవుల దర్శనం కోసం వెళ్లిన కళ్యాణదుర్గం చంద్రమోళి, సుజాత, అనంతపురం భాగ్యమ్మ, చెన్నకేశవులు తదితరులను పరమ పవిత్రమైన మైసూరు ఆశ్రమంలో మహంతాపురం రమేష్, మరికొందరు దాడి చేసిన సంఘటన ఆదివారం రాత్రి 730 గంటల సమయంలో చోటు చేసుకుంది. మైసూరు ఆశ్రమంలోని గురుదేవుల సన్నిధానం వద్దకు వెళ్లి పూజలు చేసి తిరిగి వస్తుండగా దాడి చేసినట్లు బాధితులు తెలిపారు. "భంగురు ఆశ్రమం అందరిదీ" అని తత్వం రాసిన గురుదేవుల ఆశయాలకు వ్యతిరేకంగా అక్కడి కొందరు దుష్ట భక్తులు గురుదేవుల దర్శనం కోసం వెళ్లిన సాటి భక్తులను దారుణంగా వ్యవహరించిన తీరు భక్తుల్లో చర్చనీయాంశంగా మారింది. దాడి జరుగుతున్న సమయంలో కొందరు భక్తులు అక్కడే ఉన్నా, అడ్డుకోకుండా చోద్యం చూడడం గమనార్హం. రాయుడు విజయమ్మ, సువర్ణమ్మ, గంగాధర్ తదితరులు భక్తులను దుర్భాషలాడటమే కాకుండా, నిర్బంధించేందుకు ప్రయత్నించినట్లు బాధితులు వాపోయారు. గతంలో కూడా దళవాయిపల్లి గంగమ్మ అనే మహిళలను అమానుషంగా విచక్షణాహితంగా దాడి చేసిన సంఘటనలో త్రుటిలో ప్రాణాపాయం నుండి బయటపడ్డ సంఘటన భక్తులు ఎవరు ఇంకా మర్చిపోలేదు.శాంతిదామంగా విరాజిల్ల వలసిన సర్వ ధర్మ ఆశ్రమం, కక్షలకు, దాడులకు తెగబడుతున్న తీరు, ఆశ్రమ వాతావరణము గురుదేవులు ఆశయానికి కళంకం కలిగిస్తోంది. సర్వ ధర్మ ఆశ్రమ పీఠాధిపతిగా చలామణి అవుతున్న కబీర్ కిరణ్ శిష్యభక్తాదులు ఇలాంటి చర్యలకు పాల్పడడం సర్వత్ర చర్చనీయాంశం అవుతోంది.ప్రశాంతతకు మారుపేరుగా ఉండవలసిన మైసూరు సర్వ ధర్మ ఆశ్రమం భక్తులపైనే దాడులు చేసే పరిస్థితికి దిగజారింది. ఇంత దారుణంగా ఆశ్రమ వాతావరణాన్ని కలుషితం చేసిన సంఘటనపై బాబా భక్తులందరూ అన్యాయాన్ని ఖండించే రీతిలో స్పందించాల్సిన సమయం ఆసన్నమైంది.

## వివాహ మహోత్సవం లో పాల్గొన్న మెట్టు



వివాహ మహోత్సవం లో పాల్గొన్న మెట్టు గోవిందరెడ్డి.

బొమ్మనహాల్, మార్చ్02 ప్రభాతవార్త

బొమ్మనహాల్ మండలం కొత్తూరు గ్రామ వాస్తవ్యులు వన్నూరుస్వామి కూతురు, కుసుమ రవికుమార్ ల వివాహానికి కణేకల్ టౌన్ రాంనగర్ వరుని స్వగృహం నందు పాల్గొని, నూతన వదువరులను పిల్లాపాపలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించిన రాయదుర్గం నియోజకవర్గం వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త శ్రీ మెట్టు గోవిందరెడ్డి.ఈ కార్యక్రమం లో స్థానిక ప్రజలు, మండల కన్వీనర్ బ్రమ్మానంద రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు, మారేంపల్లి,మారెన్న,మాజీ కన్వీనర్ ఆలూరు చిక్కన్న, ,మండల ఉపాధ్యక్షులు, వేమన్న,హళ్లి నాగరాజు, మరియు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## కనకదాసు విగ్రహ ప్రతిష్టాపనకు ప్రముఖుల హాజరు

డి.హీరేహాళ్, మార్చి 02 ప్రభాతవార్త



కనకదాసు విగ్రహానికి పూలమాలలు వేస్తున్న కాలవ భరత్ తదితరులు.

డి.హీరేహాళ్ మండలంలోని ఓబులాపురం గ్రామ పరిధిలో శ్రీ భక్త కనకదాసు విగ్రహ ప్రతిష్టాపనకు నియోజకవర్గంలోని పలువురు ప్రముఖులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం గ్రామంలో ఏర్పాటుచేసిన కనకదాసు విగ్రహానికి రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు తనయుడు కాలవ భరత్, జనసేన పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ మరియు కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ కరేగౌడ మంజునాథ, డి.హీరేహాళ్ మండల కన్వీనర్ హనుమంతరెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై కనకదాసు విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో కనకదాసు విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. కురుబ సోదరులు అందరూ ఐక్యమత్యంతో మెలగాలని, తమ పిల్లలను బాగా చదివించి ఉన్నత స్థానాలకు చేర్చాలని వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం కాలవ భరత్, మంజునాథ్‌గౌడ్, హనుమంతరెడ్డిలను కురుబ సోదరులు శాలువా వేసి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని కురుబ సోదరులు పాల్గొన్నారు.

## రైతులను, కౌలు రైతులను ఆదుకోవాలి



పోస్టర్లు విడుదల చేస్తున్న రైతులు సంఘం నాయకులు.

కణేకల్లు, మార్చి 02 ప్రభాతవార్త:

రైతులు పండించిన పంటలు మొక్కజొన్న, పప్పుశెనగ, జొన్నలు తదితర పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధరలు కల్పించి కొనుగోలు చేయాలని ఏపి రైతు సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మార్చి ఏడో తేదీ నుండి ఉరవకొండ నుండి రైతులతో పాదయాత్ర చేపట్టి 10వ తేదీన కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఏపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిహెచ్.రాయుడు, రైతు సంఘం జిల్లా సీనియర్ నాయకులు కె.జయచంద్రరెడ్డి, సిఐటియు నాయకులు కోరే నాగరాజు, వైటి. నాగిరెడ్డి, శర్మాస్‌వలి పోస్టర్లు విడుదల చేశారు. అనంతరం ఏపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిహెచ్.రాయుడు మాట్లాడుతూ జిల్లాలో 2024-25ఖరీఫ్ రబీలో నష్టపోయిన పంటలకు నష్టపరిహారం, ఇన్సూరెన్స్ వెంటనే విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని, రైతుల పక్షాన ప్రభుత్వం స్పందించాలని కోరుతూ 2025 మార్చి 7వ తేదీ ఉరవకొండలో ప్రారంభమై కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర జరుగుతుందన్నారు. 10వ తేదీ కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగు ధర్నాలో రైతులందరూ పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### నోబుల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు కోసం

## సామూహిక లలితా సహస్రనామ పారాయణం



మాట్లాడుతున్న రామ్మూర్తి స్వామిజీ, లలితా సహస్రనామ పారాయణం చేస్తున్న మహిళలు

రాయదుర్గం, మార్చి 02 ప్రభాతవార్త:

నోబుల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు కోసం 200మంది మహిళలు సామూహిక లలితా సహస్రనామ పారాయణం పటించారు. ఆదివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో పట్టణంలోని చిందనూరు కళ్యాణమండపంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. నోబుల్ వరల్డ్ రికార్డు సంస్థ ప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని రికార్డు చేశారు. ఇంత పెద్ద సంఖ్యలో లలితాదేవి సహస్రనామం పారాయణం చేయడం ఇదే మొదటిసారి కావడం విశేషం.ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, విప్రమలై శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ గౌరవాధ్యక్షులు రామ్మూర్తిస్వామిజీ పర్యావేక్షణలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. డ్యాన్స్ అకాగమి సెక్రెటరీ విదూసి జ్యోతినాగేష్, కార్యక్రమ అధ్యక్షులు స్వేత పద్మిని పాల్గొన్నారు. ఆల్‌ఇండియా రెడియో అనౌన్సర్ లంకప్రసాద్ ఈ కార్యక్రమానికి య్యాంకర్‌గా వ్యవహరించారు. అనంతరం మహిళలు లలితా సహస్రనామ పారాయణాన్ని పటించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు రంజాన్ తోఫా పంపిణీ



పండుగ తోఫాను అందచేస్తున్న దృశ్యం

గుత్తి, మార్చి 2 ప్రభాతవార్త

పట్టణంలోని గుత్తి-అనంతపురం రోడ్డులో వున్న మదరసాలో ఆదివారం విఫాఖుల్ ఉలామ ఆధ్వర్యంలో పేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని 150 మంది పేద ముస్లింలకు 2.500 రూపాయల విలువ చేసే బియ్యం, బేడలు, గోధుమపిండి, వంటనూనె, పంచదార, కొబ్బరితో కూడిన 15 రకాల వస్తుల కిట్లను టిడిపి పట్టణ అధ్యక్షులు ఎంకె చౌదరి, మదరసా ఏ దారుల్ ఉలూం ఫైజుల్ ఇస్లాం అధ్యక్షులు షేక్‌మౌలానా అబ్దుల్‌హక్ చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ం రసూల్, ఖాజాముద్దీన్, రిటైర్డ్ జెఏఎ షెక్షావలి, ఫజులుల్లా, ఖలీద్, బాష, సాయి హేమచంద్రిక, తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా సీనియర్ నేత మృతి



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

గుత్తి, మార్చి 2 ప్రభాతవార్త

పట్టణానికి చెందిన వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి గురుప్రసాద్‌యాదవ్ తండ్రి, గుంతకల్లు నియోజకవర్గం వైసిపి మహిళా అధ్యక్షురాలు, గుత్తి మున్సిపల్‌వైస్‌చైర్‌పర్సన్ బి.వరలక్ష్మియాదవ్ మామగారైన సీనియర్ నేత బి.పుల్లయ్య (80) మృతి చెందారు. విషయం తెలుసుకున్న అనంతపురం జిల్లా యువ నాయకుడు సిబి మంజునాథరెడ్డి, మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, మాజీ పట్టణ కన్వీనర్ హుస్సేన్‌పీరా, యువనాయకుడు షఫీ, అనంతపురం జిల్లా స్పోక్స్ పర్సన్ గుత్తి జెడ్‌పిటిసి ప్రవీణ్‌కుమార్‌యాదవ్, వైసిపి సీనియర్ నాయకులు రంగస్వామి, కౌన్సిలర్లు వరదరాజులు, గుత్తి, గుంతకల్లు నియోజక వర్గం వైసిపి నాయకులు, కార్యకర్తలు ఆదివారం వారి నివాసానికి చేరుకుని పుల్లయ్య భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి అండగా వుంటామని వారు పేర్కొన్నారు.

## వ్యవసాయంలలో సాంకేతిక పరిష్కారాలు చూపడమే లక్ష్యంగా ఆటోనమస్ ఏఐ పరికరం.

క్రాఫ్ నౌ సీఈఓ మొహమ్మద్ కబీర్.



రైతులకు అవగాహన కల్పిస్తున్న క్రాఫ్ నౌ సీఈఓ మొహమ్మద్ కబీర్.

కణేకల్లు, మార్చి 02 ప్రభాతవార్త:

వ్యవసాయంలో రైతులు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలపై సాంకేతిక పరిష్కారాలు చూపడం కోసమే ఏఐ టెక్నాలజీ ఆటో నమస్ పరికరం ఎంతగానో ఉపయోగపడుతుందని క్రాఫ్ నౌ వ్యవస్థాపకులు సీఈఓ మహ్మద్ కబీర్ అన్నారు. బెంగళూరులోఎని నెస్టో అభివృద్ధి చెందిన అగ్రిటెక్ స్టార్టప్ క్రాప్ని బృందం ఇటీవల కణేకల్లు ప్రాంతాన్ని సందర్శించింది. ఈ సందర్భనలో వారు రైతులతో ప్రత్యక్షంగా కలిసి వారి సమస్యలను అర్థం చేసుకున్నారు. వ్యవసాయంలో రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను గుర్తించి, సాంకేతిక పరిష్కారాలను పరిచయం చేశారు. ఈ సందర్భంగా సీఈఓ మొహమ్మద్ కబీర్ మాట్లాడుతూ రైతులు చాలా కాలంగా సంప్రదాయ పద్దతులపైనే ఆధారపడి వ్యవసాయాన్ని కొనసాగిస్తున్నారన్నారు. అనుకున్న సమయానికి వ్యాధులను గుర్తించలేకపోవడం, రసాయనాల అధిక వినియోగం మరియు కార్మికుల కొరత వంటి సమస్యలు వారిని వేధిస్తున్నాయన్నారు. క్రాప్ని బృందం వారి అభిప్రాయాలను సేకరించి, ఆధునిక వ్యవసాయ పద్దతులపై అవగాహన కల్పిస్తూ, సీడ్ టెక్నాలజీ అనే కొత్త పరికరాన్ని పరిచయం చేసిందన్నారు. ప్రారంభ పరిశోధనల ప్రకారం, క్రాప్ని పరిష్కారాలను రైతులు సమర్థవంతంగా ఉపయోగిస్తే 70-80శాతం వరకు అధిక దిగుబడి సాధించవచ్చని అందచనా వేస్తున్నారన్నారు. క్రాప్స్ మిషన్ కేవలం కొత్త టెక్నలజీ ప్రవేశపెట్టడం మాత్రమే కాదు, రైతులకు నూతన పరిజ్ఞానం అందించి, వ్యవసాయాన్ని మరింత సుస్థిరంగా తీర్చిదిద్దడమే కణేకల్లు రైతులకు ఈ టెక్నాలజీ ఎలా ఉపయోగపడుతుందనే అంశాన్ని సమగ్రంగా అర్థం చేసుకుని, భవిష్యత్తులో మరిన్ని ప్రయోజనాలు కలిగించేందుకు ఈ బృందం కృషి చేస్తోందన్నారు. ఈ నూతన పరిజ్ఞానం కలిగిన పరికరంతో వ్యవసాయంలో తక్కువ ఖర్చుతో తక్కువ రసాయనయాలతో ఎక్కువ లాభాలు అర్జించే దిశగా ముందుకు వెళుతుందని అన్నారు.

## నేడు ఉరవకొండ ప్రభుత్వాసుపత్రిను సందర్శించనున్న డైరెక్టర్ ఆఫ్ సెకెండరీ హెల్త్ జాయింట్ కమిషనర్

ఉరవకొండ, మార్చి 2 ప్రభాతవార్త



ఉరవకొండలోని ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రి

ఉరవకొండ పట్టణంలోని 50 పడకల ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిను సోమవారం ఉదయం డైరెక్టర్ ఆఫ్ సెకెండరీ హెల్త్ జాయింట్ కమిషనర్ రమేష్ కిషోర్ బృందం సందర్శించనుంది. ప్రభుత్వ ఆసుపత్రిను 100 పడకలకు అప్‌గ్రేడ్ చేసి ఇక్కడ సౌకర్యాలను మెరుగుపరిచి రాష్ట్రంలోని మోడల్ ఆసుపత్రిగా తీర్చిదిద్దాలన్న రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ నిర్ణయం మేరకు ఈ బృందం ఆసుపత్రిను సందర్శిస్తున్నట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది. ఆసుపత్రిలో రోగులకు ప్రస్తుతం అందుబాటులో ఉన్న వైద్య సేవలు, స్పెషలిస్ట్ వైద్యులు, సిబ్బంది వివరాలను క్షేత్రస్థాయిలో తెలుసుకొని ఇక్కడ కల్పించాల్సిన సౌకర్యాలు పై ఈ బృందం అవగాహనకు రానున్నట్లు తెలుస్తోంది. బృందంలో డైరెక్టర్ ఆఫ్ సెకెండరీ హెల్త్ కమిషనరేట్ కు చెందిన ముఖ్య అధికారులు, డిసిహెచ్‌ఎస్ తదితరులు ఉండనున్నారు.

## మాంసం విక్రమ దారులపై ప్రజలు ఆగ్రహం

**నాణ్యత లేని మాంసాన్ని విక్రయిస్తున్నారంటూ ఆరోపణలు..**
**రోగాల భారిన పడుతున్నా పట్టించుకోని అధికారులు.**



శ్యానిటరి ఇన్స్పెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న ప్రజలు.

రాయదుర్గం, మార్చి 02 ప్రభాతవార్త:



నల్లగా మారిన మాంసం

పట్టణంలోని కెబి ప్యాలెస్ ఏరియాలో ఉన్న మటన్ మార్కెట్‌లోని మామసం విక్రయ కేంద్రాల్లో నాణ్యత లేని మాంసంను విక్రయిస్తున్నారంటూ పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టణానికి చెందిన ఒక వ్యక్తి మాంసాన్ని కొనుగోలు చేసి ఇంట్లోకి తీసుకువెళ్లి కూర వండగా ఆ మాంసం నల్లగా కావడంతో ఆ వ్యక్తి విక్రయ దారుడితో ఆగ్రహం వ్యక్తం చేశాడు. నాణ్యత లేని మాంసం అమ్మాడని నిర్వాహకులపై మటన్ మార్కెట్‌లో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తూ వాగ్వివాదం చేసుకున్న సంఘటన ఆదివారం జరిగింది మాంసం విక్రయ దారులు మరణించిన జీవాలను తీసుకువచ్చి మాంసంను ప్రజలకు అంటగడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇంత తతంగం జరిగినా మున్సిపల్ శ్యానిటరీ అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, మాంసం విక్రయదారులు ఇస్తున్న మామ్మూళ్లకు కక్కుర్తి పడి ప్రజల ఆరోగ్యాలను గాలికి వదిలివేస్తున్నారని పట్టణ ప్రజలు పేర్కొంటున్నారు. ఇలాంటి మాంసంను తిని పట్టణ ప్రజలు ఆసుపత్రుల పాలువుతున్నామని, కేజీ మటన్‌ను రూ.650కి అమ్ముతున్నారని, అది కూడా నాణ్యతలేని, నీళ్ల తడిపిన మాంసంను ప్రజలకు అంటగడుతున్నారని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శ్యానిటరి అధికారులు పర్యావేక్షించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న వాల్మీకి సంఘం అధ్యక్షులు

డి.హీరేహాళ్, మార్చి 02 ప్రభాతవార్త:

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండిక్రిష్టప్ప పలు వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఆదివారం రాయదుర్గం, బళ్ళారి, ఆధోని పట్టణాల్లో జరిగిన వివాహ వేడుకల్లో ఆయన వాల్మీకి సంక్షేమ సేవా సమితి ఉపాధ్యక్షుడు మలకన్న, కుటుంబ సభ్యులు నరసారెడ్డి, విశ్రాంతి ఉద్యోగి శ్రీరాములు, మిత్రులతో కలిసి పాల్గొని నూతన దంపతులకు పెళ్లి శుభాకాంక్షలు తెలిపి వధూవరులను దీవించారు. ఈ నేపథ్యంలో జయంతి సుబ్రమణ్యం, శోభారాణి దంపతుల ఆహ్వానం మేరకు రాయదుర్గం పట్టణంలోని నేషనల్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులు విష్ణుతేజ, భావనలను ఆశీర్వదించారు. అనంతరం రాయదుర్గం రేణుక కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు పట్టణ సమీపంలోని 74ఉడేగోళం మద్దానేశ్వరస్వామి కళ్యాణ మండపంలో జరిగిన వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులు దీప్తి, జగదీష్‌లను దీవించారు. అనంతరం జింక లింగన్న, లక్ష్మమ్మ దంపతుల ఆహ్వానం మేరకు కర్నూలు జిల్లా ఆదోని పట్టణం రోషన్ గార్డెన్లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులు వాల్మీకి సుధారాణి, వాల్మీకి రఘురాంలను ఆశీర్వదించారు. అనంతరం రాయదుర్గం పట్టణానికి చెందిన రాజేంద్రరెడ్డి, పద్మావతి దంపతుల ఆహ్వానం మేరకు బళ్ళారి పట్టణంలో అమ్మ భవన్లో జరిగిన పెళ్లి వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను సత్యనిఖిల్‌రెడ్డి, సాయిరాణిలను దీవించారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులతో మాట్లాడుతూ మాంగల్య బంధంతో ఒక్కటైన మీ పవిత్ర బందం హాయిగా సాగిపోవాలని, మీ వివాహ జీవితాన్ని ఆనందంగా గడపాలని ఆయన నూతన దంపతులకు సూచించారు. మీ వివాహ జీవితం మీ ముందు తరాల వారికి ఆదర్శం కావాలని చిన్న మనస్పర్థలకు సైతం తావివ్వకుండా సుఖ సంతోషాలతో అన్యోన్యంగా మీ జీవితం సాగిపోవాలని ఆయన తెలిపారు. ఈ శుభకార్యక్రమాల్లో ఆ సేవా సమితి సభ్యులు అజయ్‌టైలర్ రఘు, బోయ వెంకటేశులు, మిత్రులు గొల్ల బండి నాగరాజులు పాల్గొన్నారు.

## గాంధీ హరిజన హాస్టల్ భూమి అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలి

**-అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి**
**-ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి డిమాండ్**
**-హాస్టల్ కమిటీతో కలిసి భూమి చుట్టూ ఫెన్సింగ్ పరిశీలన, బోర్డు ఏర్పాటు**




విలేఖరులతో మాట్లాడుతున్న ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి, హాస్టల్ కమిటీ సభ్యులు

ఉరవకొండ, మార్చి 2 ప్రభాతవార్త

గాంధీ హరిజన హాస్టల్ భూమి అక్రమ రిజిస్ట్రేషన్ వెంటనే రద్దుచేసి 1941లో ఉన్న రికార్డుల ఆధారంగా భూమిని గాంధీ హరిజన హాస్టల్ పేరు మీదే ఉంచాలని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన ఉరవకొండ పట్టణంలోని పోలీస్ స్టేషన్ పక్కనగల గాంధీ హరిజన హాస్టల్ భూమిని పరిశీలించారు. హాస్టల్ కమిటీ సభ్యులతో కలిసి భూమి చుట్టూ ఏర్పాటు చేసిన పెన్సింగ్‌ను పరిశీలించి అక్కడ బోర్డును పాతారు. అనంతరం సాకే హరి మీడియాతో మాట్లాడుతూ హరిజనులను అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో 1933లో హరిజనోద్ధరణ కమిటీను ఏర్పాటు చేశారని 1941లో గట్టు వెంకటరమణప్ప అనే మహనీయుడు, సామాజిక ఉద్యమకారుడు తనకు సంబంధించినటువంటి సర్వే నంబర్ 533బిలోని 1.04 సెంట్ల భూమిని హరిజనోద్ధరణకోసం దానం చేశారన్నారు. ఇక్కడ హరిజన హాస్టల్ నెలకొల్పగా ఎందరో విద్యావంతులై అభివృద్ధి చెందారన్నారు. 1992లో ఇదే ప్రాంతానికి చెందిన ఇద్దరు వ్యక్తులు వేరే సర్వే నంబర్ ఆధారం చేసుకొని అప్పటి పంచాయతీ కార్యదరి ్శ సహకారంతో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొని అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 1941లో ఉన్న రికార్డుల ఆధారంగా భూమిని గాంధీ హరిజన హాస్టల్ పేరుమీదే ఉంచాలని కోరారు. ఈ భూమి తమదని ఎవరైనా వస్తే ప్రతిఘటిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గాంధీ హరిజన హాస్టల్ కమిటీ సభ్యులు పాల్తూరు ఆనందరాజు, చాబాల సర్పంచ్ మల్లెల జగదీష్, కోనాపురం ఎర్రిస్వామి, లత్తవరం చంద్రశేఖర్, చిన్నముష్టూరు ఎర్రిస్వామి, పెద్దముష్టూరు రామకృష్ణ, మీనుగ రమేష్, కొనకొండ్ల చిన్న ఆంజినేయులు, ఆమిద్యాల దేవమ్మ, రాయంపల్లి సోమశేఖర్, ఎం.రామాంజినేయులు, వెలిగొండ బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉరవకొండలో టెలీ ఫిల్మ్ షూటింగ్



టెలీ ఫిల్మ్ షూటింగ్ జరుగుతున్న దృశ్యం

ఉరవకొండ, మార్చి 2 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం పాత భవనాల్లో ఆదివారం టెలీ ఫిల్మ్ షూటింగ్ జరిగింది. కర్నాటకకు చెందిన స్నేహితుల బృందం రాధా ఫిలిమ్స్ యూనిట్ ప్రొడెక్షన్ నంబర్-1 పేరుతో ఇక్కడ పలు సన్నివేశాలను చిత్రీకరించింది. ఈ సందర్భంగా టెలీ ఫిల్మ్ డైరెక్టర్ రవి 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ ఉరవకొండ ప్రాంతంలో గత వారం రోజుల నుండి పలు సన్నివేశాలు చిత్రీకరిస్తున్నామన్నారు. విలేజ్ కామెడీ డ్రామాగా తెరకెక్కిస్తున్న టెలీ ఫిల్మ్‌కు ఇంకా పేరు నిర్ణయించలేదన్నారు. టెలీ ఫిల్మ్ గంట నిడివితో ఉంటుందని దీన్ని ఓటీటీలో విడుదల చేస్తామన్నారు.

## దాహం తీర్చుకోవడానికి వానరాల పాట్లు..!

ఉరవకొండ, మార్చి 2 ప్రభాతవార్త



వాటర్ క్యాన్‌నీటితో దాహం తీర్చుకొంటున్న వానరం

దాహం తీర్చుకోవడానికి మనుషులే కాదు పశుపక్షాదులు కూడా ఈ మండు వేసవిలో నానా అగచాట్లు పడుతున్నాయి. ముఖ్యంగా వానరాలు ఎక్కడా తాగడానికి నీరులేక వాహన చోదకులు ద్విచక్రవాహనాల్లో దాచి పెట్టుకున్న వాటర్ బాటిళ్లను లాక్కెల్లి పోతున్నాయి. ఆదివారం పట్టణంలోని పాత తహశీల్దార్ కార్యాలయం వద్దకు వచ్చిన వానరాలు దాహం తీర్చుకోవడానికి పడిన కష్టాలు అందరినీ ఆశ్చర్యానికి గురి చేశాయి. ఒక వానరం అక్కడ షుటింగ్ యూనిట్ వారు ఏర్పాటు చేసిన ఫిల్టర్ వాటర్ క్యాన్ వాల్వుకు నోరుపెట్టి తన దాహం తీర్చుకోవడం కనిపించింది. మండు వేసవిలో పశు పక్షాదులు దాహం తీర్చుకోవడానికి పడుతున్న అగచాట్లకు ఆ ఘటన అద్దం పట్టింది. ప్రజలు తమ ఇళ్లవద్ద పశుపక్షాదులు దాహం తీర్చుకోవడం కోసం ఒక పాత్రలో నీటిని వాటికి అందుబాటులో ఉంచాలని పశు పక్షాదుల ప్రేమికులు కోరుతున్నారు.

## గ్రామాలలో పేరుకుపోతున్న చెత్త



చెత్త నుండి సంపద తయారీ కేంద్రం దృశ్యం

బ్రహ్మసముద్రం.మార్చ్ 2, ప్రభాతవార్త

బ్రహ్మ సముద్రం మండల పరిధిలోని పలు గ్రామాల యందు చెత్త చదారంతో గ్రామాలు నిండుకుపోతున్నాయి .ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామాల యందు గ్రీన్ అంబాసిడ ర్లను పెట్టి వీదులను శుభ్రపరచి సదరు చెత్త ద్వార సంపదను సృష్టించి తద్వారా పంచాయతీలకు ఆదాయ వనరులు సమకూర్చాలని ప్రయత్నిస్తుంటే గ్రామాల యందు గల అధికారులకు ఇవేమీ పట్టనట్టు వస్తిమా పోతి మా అన్న చందంగా వ్యవహరిస్తున్నారు తప్ప పట్టించుకున్న పాపాన పోలేదు.వేసవి తాపం తో ప్రజలు పలు గ్రామాల యందు త్రాగునీటి తహతహ లాడుతున్నా ఇవేమీ పట్టనట్టు సంబందిత అధికారులు వ్యవహరిస్తున్నారు. లక్షలు ఖర్చు చేసి నిర్మించినయస్ డబ్ల్యూ పి సి సెంటర్ లు మాత్రం ఉత్సవ విగ్రహాల్లా గ్రామాల యందు దర్శనమిస్తున్నాయి కన్నె పల్లి గ్రామాల్లో చెత్త రోడ్లపై పడి ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతుంటే ఇవేమీ పట్టనట్లు అధికారులు వ్యవహరిస్తున్నారు ఇచ్చట రెగ్యులర్ ఈ ఓపి ఆర్డి లేనందున సంబంధిత శాఖ అధికారులకు పూర్తి విచ్చల విడిగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాల సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

